# తెలివిలేని తిప్పయ్య

'గౌతమశ్రీ'

పున్నమినాటి వెన్నెలలో ఆరుబయట మంచాలు వేసుకొని పడుకున్నాము. వాసూ, వేణూ, మాత్రం మా తాతయ్య చెపుతూన్న కథలన్నీ అతిశ్రద్ధగా వింటున్నారు చంద్రుడికేసిచూస్తూ. వారి దృష్టిలో ఎందరో రాజకుమారులూ, రాజకుమార్తెలూ, రాక్షసులూ దొర్లిపోతున్నారు. వారి కుతూహలం తాతయ్య ఉత్సాహాన్ని ఇనుమడింపచేసేది. అలాగ తాతయ్య కథలువింటూ తొమ్మిదో, పదో అయినాక నిద్రపోవడం మాకందరికీమామూలు. మా అందరి మనస్తత్వాల్నీ అర్థం చేసుకున్న తాతయ్య ఎంతో మంచి కథల్ని చెప్పేవాడు. ఆ వేళ కూడా ఆప్రకారంగానే చెపుతున్నాడు.

ఇంతట్లో మా మంచం ప్రక్కనున్న కొబ్బరిచెట్టుక్రింద ఏదో చిన్నచప్పుడైంది. వాసు, వేణు, ఒకసారి అటుచూసి మళ్ళీ కథ వినడంలో నిమగ్నులైనారు. ఇంతలో మళ్ళీ చప్పుడైంది. బహుశా ఏఎలకో అక్కడ అల్లరిచేస్తూండి ఉంటుంది. ఈసారి వాసూ వేణూ నిజంగా భయపడి అటేపేచూసి "బాబోయ్! అక్కడేదో దెయ్యం ఉన్నట్లుంది తాతయ్యోయ్!" అన్నారు కంగారుగా. తాతయ్య గట్టిగానవ్వేడు. మీభయం బంగారుకానూ! అదేమిట్రా అలా భయపడతారూ అక్కడ ఏఎలకో చప్పుడుచేస్తోంది. దెయ్యం లేదు; గియ్యంలేదు. మీ భయంచూస్తే వెనకటి తిప్పయ్యసెట్టి జ్ఞాపకమొస్తున్నాడు." వేణుకి ధైర్యం కలిగినట్లుంది. "తిప్పయ్యసెట్టి ఎవడు తాతా!" అన్నాడు. మేమందరం తిప్పయ్యసెట్టి కథ చెప్పమని బలవంతపెట్టేం తాతయ్యని. తాతయ్య నవ్వుతూ కథాప్రారంభం చేశాడు:

'"నేను మీ వయస్సులో ఉన్నప్పుడు ఈవూళ్లో ఒక చిన్నవ్యాపారస్థుడుండేవాడు. స్వతహాగా చాలా'మంచివాడు. కొంత అమాయకుడు అవడంవలన వూళ్లో అందరూ అతన్ని ఆదరంగా చూసేవారు. తిప్పయ్యశెట్టికి తెలివితేటలు లేకపోవడమే కాదు. అమితమైన భయంకూడావుండేది అతని భార్యమాత్రం మంచి తెలివైనది. ఏదో వ్యాపారంలో నాలుగురాళ్లు సంపాదిస్తూ జీవితాన్ని వెళ్లబుచ్చే వారా దంపతులు. భార్య, తిప్పయ్య భయాన్ని పోగొట్టేందుకని ఎంత యత్నం చేసినా లాభం లేకపోయేది. దానికి సాయం అతను అట్టే తెలివికలవాడు కాకపోవడం వలన ప్రతి చిన్నవిషయానికి భయపడేవాడు. రోడ్డు మీద వెడుతూంటే మనమెవళ్లమైనా అతనికేసి చూసే మనుకోండి. అతను హడలిపోయి ఇంట్లో దూరేవాడు. దాన్ని చూసి పెద్దలు ముసిముసి నవ్వులు నవ్వుతూంటే పిన్నలు ఇంకా వాడిని ఏడిపించేవారు.

ఒకనాడేమైందనుకున్నారేమిటి. మన వూరికి ఒక చిన్న నాటకాల కంపెనీ వచ్చి ప్రహ్లాద నాటకం ఆడుతున్నారు మేమందరం నాటకం చూడ్డానికి వెళ్ళాము. తిప్పయ్య మాత్రం మాతో రాలేదు. అతను రాకపోవడానికి కారణం ఏమిటో తెలుసా. నాటకంలోని నృసింహామూర్తి కాని - హిరణ్యకశిపుడు కాని తన్నేమైనా చేస్తారేమోనని! నరే ఇంటి దగ్గర హాయిగా పడుకున్నాడు. ఊళ్లో ఎవరూ లేకపోవడం చూసి ఓ దొంగాడు పిల్లింటో దొడ్డిదారిని ప్రవేశించాడు భార్యాభర్తలు నిద్రించడం చూసి వాడు ఇంట్లో వస్తువులనన్నిటినీ సంగ్రహించి బయటికి పోవడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇంతట్లో ఏ తలుపో తగిలి భార్యాభర్తలకి మెలకువ వచ్చింది వెంటనే జరిగిందంతాచూసి తిప్పయ్య భార్య లేచి ఆ దొంగాడి చెయ్యి గట్టిగా పట్టుకుంది పారిపోకుండా! భార్య ధైర్యానికి లోలోపల సంతోషించినా, తిప్పయ్యమాత్రం గజగజ వణికిపోతూ, దుప్పటీ ముసుగేసుకున్నాడు భార్య "దొంగ! దొంగ!" అని కేకలేసింది.

దొంగ తనభార్యనేమైనా చేస్తాడేమోనని భయంవేసింది తిప్పయ్యకి.

# తిమ్మరుసు

ఒకప్పుడో రాజ్యాన్ని ఓ రాజు పరిపాలించేవాడు. ఆ రాజు దగ్గర అతి తెలివయిన మంత్రి ఉండేవాడు. అతడు మిక్కిలి సామర్థ్యం కలవాడు. రాజుకు కుడి భుజమయిన వాడున్నూ, అటువంటి మంత్రి హఠాత్తుగ మరణించటం చేత ఆ రాజు నిలువునా కూలిపోయాడు. రాజ వైద్యులను రప్పించి ఎందుకు బ్రతికించ లేదని హూంకరించాడు. వైద్యులు వణికి పోయారు. ఏం జవాబు చెప్పగలరు? ఎదురు జవాబు చెప్పటానికి ఎవరు సాహించగలరు? మంత్రిపైగల అభిమానమే ఆయన కోప కారణమని ఊహించి వైద్య శిఖామణి "ప్రభూ! మేమేమి చేయగలం! అంతా భగవద్విలాసం" అన్నాడు. రాజుకు మండుకొచ్చింది. "మీ చేతకానితనానికా భగవద్విలాసం! పొండి! నా ఆ స్థానంలో ఒక్క క్షణం ఉంటానికి వీల్లేదు. మహా మంత్రిని రక్షించని మీ వైద్యులను శిక్షించినా తప్పులేదు. హుం...పొండి" అని కసిరాడు. తలలు వంచుకు వైద్యులు వెనుదిరిగి

'బాలకృష్ణ'

పోయారు. రాజు దుఃఖముతో క్రుంగి పోయాడు. ఆహార పానీయాలు విసర్జించాడు. ఈ సంగతి తెలసి రాణీ వచ్చి రాజు నోదార్చి హితోపదేశం చేసింది. "మహారాజులధైర్యం పడకండి! యధా రాజా, తథా ప్రజా! మీరే యిలా గయితే యిక ప్రజలగతేం కాను? రాజస్థానంలో మరొకర్ని మంత్రులుగా నియమించి మామూలుగ రాజరికాన్ని నిర్వర్తించండి! అధైర్యపడకండి" అని సెలవిచ్చింది. రాజుకు జ్ఞానోదయం కలిగింది. తన అవివేకానికి (వైద్యుల కడ) సిగ్గుపడి, మరల ఆ స్థాన వైద్యులను రప్పించాడు తిరిగి చని పోయిన మంత్రితో సమాను లెలా దొరకగలరు? అందుకో పరీక్ష పెట్టాడు. చిత్రపటాలుపై ఒక్కొక్క నిలువుగీత గీసి ఎవరయితే దీన్ని చెఱపకుండ పొట్టిగ చేస్తారో, వారికి మంత్రిపదవి యివ్వబడును అని రాయించి వివిధ దేశాలు పంపించాడు. తన రాజ్యంలో రోజూ చాటించేవాడు. కొందరీసంగతి విని నవ్వుకున్నారు. "హాహాహా చెఱపకుండ పొట్టిచెయ్యాలిట. మా బావుంది. రాజుకు నిజంగా పిచ్చెక్కింది మంత్రిపోవటంతో" అని కొందరు వేళాకోళం చేయసాగారు. "అయ్యో! రాజు కెంత దురవస్థ పట్టింది! ఇచ్చినగీత చెరపకుండా పొట్టిచేయాలట! నిజంగానే రాజు ఉన్మాది అయ్యాడు. పాపం ఎంతగా మహారాణి విచారిస్తోందో!" అని కొందరు విచారించారు. కాని ఒక్కడూ ముందుకొచ్చి కార్యసాధన చేయలేకపోయారు. ఒకసారి రాజాస్థానంలో చాటింపు ఒక వీధిబడి గుండా పోతోంది. బడిపంతులు ఏమిటదని చాటింపుగాళ్లను అడిగాడు. వాళ్లు చిత్రపటాన్ని చూపించి అంతా చెప్పారు. ఈ చిత్రాన్ని చూడటానికి బడిపిల్లలంతా వచ్చి తిలకించారు. మామూలుగ అందరిమాదిరిగానే

## ★ తెలివిలేని తిప్పయ్య ★

ఒకవేళ తనభార్యచేతిని కరిచేసి పారిపోతే! తన భార్యని హెచ్చరించడం మంచిదనుకున్నాడు. ఎల్లాగో లేచి ధైర్యం తెచ్చుకుని "ఏమేవ్! ఆ దొంగాడు మంచివాడు కాదు. నీచెయ్యి కరిచేసి పారిపోకలడు జాగ్రత్త! అని అరిచేడు. అప్పటి వరకూ ఎల్లా పారిపోవడమా అని ఆలోచిస్తున్న దొంగకి. మంచి ఉపాయం తట్టింది. వెంటనే తన చెయ్యి పట్టుకున్న తిప్పయ్య భార్య చేతిని గట్టిగాకరిచేసి పారిపోయాడు వస్తువులతోసహా!...

మర్నాడీకథంతా ఊరందరికీ తెలిసింది. తిప్పయ్య ధైర్యానికీ, తెలివికీ అందరూ పొట్టచెక్కలయ్యేటట్టు నవ్వుకున్నారు". ఇదీ తిప్పయ్యకథ అన్నాడు తాతయ్య. ★